

వేసవి కరాటే శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

- జీకే షోటోకాన్ కరాటే సీనియర్ మాస్టర్ శివకుమార్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

వేసవి కరాటే శిక్షణ శిబిరాన్ని విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకోవాలని జీకే షోటోకాన్ కరాటే క్లబ్ సీనియర్ మాస్టర్ శివ కుమార్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో మాస్టర్ శివకుమార్ ఆధ్వర్యంలో వేసవి కరాటే ఉచిత శిక్షణ శిబిరం కొనసాగుతుంది. ఈ సందర్భంగా మాస్టర్ శివకుమార్ విద్యార్థులకు యువతకు మెరుగైన కరాటే శిక్షణ అందజేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 30వ తేదీ వరకు ఉదయం 6 గంటల నుంచి 7.30 గంటల వరకు వేసవి ఉచిత కరాటే శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గలవారు 9515654230 నెంబర్ను సంప్రదించాలని ఆయన కోరారు.



ఖరార్ కాని ఖరీఫ్ ప్రణాళిక

- ఖరీఫ్ సాగుకు అన్నదాతలు సమాయత్తం
- ఖరారు కాని సాగు అంచనాలు
- ఉమ్మడి జిల్లాలో 22 లక్షల ఎకరాల సాగుకు సమాయత్తం
- వరి, పత్తి పంటలు అధికంగా సాగయ్యే అవకాశాలు
- విత్తనాలు, ఎరువుల సరఫరాపై తేల్చని ప్రభుత్వం

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో గతేడాది వివిధ రకాల పంటలు కలిపి మొత్తం 22,76,320 ఎకరాలు సాగు అయ్యింది.ఇందులో పత్తి 8.50,340 ఎకరాలు సాగయ్యింది.వరి 6,75000 ఎకరాలు 345వేల ఎకరాలలలో మొక్క జొన్న పంటలు సాగయ్యాయి.75 వేల ఎకరాలు పండ్ల తోటలు,మరో రెండు లక్షలకు పైగానే కూరగాయలు పడిస్తారు. మిర్చి, వేరుశనగ తథితర వాణిజ్య పంటలు సాగవుతాయి. పత్తి పంటలను అధికంగా వేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

మహబూబ్‌నగర్ జిల్లాలో 2022-23 ఖరీఫ్‌లో 188830 ఎకరాలు సాగు కాగా ఈసారి 189917 ఎకరాలలో వరి పంట సాగయ్యే ఆవకాశాలున్నాయి. కందులు గత ఏడాది 10140 ఎకరాల్లో సాగైతే ఈసారి 12548 ఎకరాలలో సాగు చేశారు. జొన్నలు 11671 ఎరాలు సగయ్యింది. ఈ సారి 13015 ఎకరాలు సాగవుతోంది. ప్రదానంగా పత్తి 99,536 ఎకరాలు సాగయ్యేది. ఈసారి 115845 ఎకరాలు సాగయ్యే ఆవకాశాలు ఉన్నాయి. మహబూబ్‌నగర్ జిల్లాలో మొత్తం 3,26,567 ఎకరాలు సాగు కావల్సి ఉండగా 2020లో 355389 ఎకరాలు సాగయ్యింది.2021లో 327279 ఎకరాలు సాగు కాగా 2023లో 351781 ఎకరాలు సాగయ్యింది. ఈసారి 377917 ఎకరాలు సాగు అయ్యే



అవకాశాలు కనిపిస్తున్నాయి.యూరియా, డీఏపీ.ఎంఒపి, కాంప్లెక్స్, ఎస్ఎస్‌పి మొత్తం కలిపి మహబూబ్‌నగర్ జిల్లాకు 96,305 మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం ఉంది.

సిద్ధం కాని ప్రణాళికలు

ఖరీఫ్ సమయం ఆసన్నం అయినా...ఇప్పటికీ సాగు ప్రణాళిక తయారు కాలేదు. ముఖ్యంగా విత్తనాలు,ఎరువులు ఎంత మోతాదులో అవసరం ఉంటుందో అధికారులు నివేదికలు తయారు చేస్తున్నారు.ముఖ్యంగా విత్తనాలు, ఎరువులకు సంబంధించి నివేదిక పంపగానే అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికైనా ప్రభుత్వం నివేదికను తెప్పించుకొని వెంటనే సాగుకు అవసరమైన వాటిని సరఫరా చేయాలని రైతు సంఘాల నాయకులు కోరుతున్నారు.

వర్షం మీద సాగయ్యే ఖరీఫ్ పంటలపై రైతులు ఆశలు పెంచుకున్నారు. సాగునీటి లేని 80 శాతం పంట పొలాలు వర్షాలు లేకుంటే సాగు ముందుకు కదలదు. ఒక పకృతి వైపరిత్యాలు మరోవైపు పాలకులు నిరాధరణతో తీవ్ర నష్టాల్లో కూరుకుపోతున్నారు. ఉమ్మడి జిల్లాలో 22 లక్షల ఎకరాలల్లో 80 శాతం భూములకు సాగు సౌకర్యం లేదు. దీంతో బోరు బావులు, కాకుండా వర్షంపై ఆధారపడి సాగు చేస్తారు. ఖరీఫ్‌లో సాగుకు విత్తనాలు, ఎరువులు, సబ్సిడీ రుణాలిచ్చి ఆదుకోవాలని రైతు సంఘం నాయకులు కోరారు.

నివేదికలు తయారు చేస్తున్నాం.

2023 ఖరీఫ్‌కు అవసరమైన విత్తనాలు, ఎరువులు,సబ్సీడీలకు సంబందించి నివేదికలు తయారు చేస్తున్నాం. నివేదికలు తయారు కాగానే ప్రభుత్వానికి అందజేస్తాం. రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు తీసుకొని శాస్త్రీయ సాగును చేయాలి.

వెంకటేశ్వర్లు, జెడీఏ మహబూబ్‌నగర్ జిల్లా

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎంపీపీ

నవ తెలంగాణ- మిడ్జిల్

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని రైతుల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని ఎంపీపీ సుదర్శన్ అన్నారు. గురువారం మండలంలోని వస్పుల,దొనూర్ గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ మధుసూదన్ రెడ్డి , రైతు సమునయ్య సమితి మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులకు ఇబ్బందులు ఏర్పడకుండా ఉండేందుకే రైతులు పండించిన పంటలు గ్రామాలలోనే కొనుగోలు కేంద్రాలను ముఖ్యమంత్రి కేసీఆర్ ఏర్పాటు చేయడం చేశామన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ కాడయ్య, ,ఏఓ సిద్దార్థ, ఏఈఓలుతస్లీమాబేగం,నవతెజ ఉప సర్పంచ్ ఇస్తారయ్యమాజీ సర్పంచులు నరసింహ, నారాయణ రెడ్డి,దొనుర్ గ్రామ సమన్వయ కమిటీ అధ్యక్షులు చెన్న ఆంజనేయులు, పీఏసీఎస్ సభ్యులు నర్సింహులు, వార్డు సభ్యులు కవిత, లక్ష్మి,బీర్ఆర్ఎస్ నాయకులు లింగం , చెన్నరవికుమార్,రామ్ రెడ్డి ,రవి,కృష్ణారెడ్డి, రాము, నవీన్ రెడ్డి,ఎల్లప్ప, మల్లయ్య వెంకటేశ్,భాస్కర్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలి : ఎంపీపీ

నవ తెలంగాణ- మిడ్జిల్

అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, రాజకీయాల కతీతంగా ప్రభుత్వం తీసుకొస్తున్న ప్రతి సంక్షేమ పథకం అందరికీ అందే విధంగా అధికారులు కృషి చేయాలని ఎంపీపీ సుదర్శన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో తాహసీల్దార్ రాజీవ్ రెడ్డితో కలిసి షాది ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,నిరుపేద అడ బిడ్డల మేనమామ కేసీఆర్‌రని, దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందన్నారు. గత ప్రభుత్వాలలో ఇలాంటి పథకాలు ఒకటి కూడా లేవని పేదల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందని తెలిపారు. ఎలాంటి అవినీతి లేకుండా లబ్ధిదారునికి డబ్బులు అందిస్తున్నది టిఆర్ఎస్ ప్రభుత్వమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ , నారాయణ్ రెడ్డి , ఉప తహసీల్దార్ గీతారెడ్డి, నాయకులు వెంకట్ రెడ్డి , నర్సింహ రెడ్డి, భాస్కర్ చారి, హరికృష్ణ రెడ్డి వార్డు మెంబర్ గోపాల్ ముదిరాజ్, మండల అధ్యక్షుడు సురేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరం ప్రారంభం



నవ తెలంగాణ- బాలానగర్

ప్రభుత్వంపేద ప్రజల కోసం ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టిన రెండో విడత కంటి వెలుగుని బాలానగర్ మండల పరిధిలోని కేతిరెడ్డిపల్లి గ్రామంలో గురువారం గ్రామ సర్పంచ్ అల్లాపురం రామ్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆపరేషన్ ఉన్నవారికి జిల్లా ఆస్పత్రికి తరలిస్తున్నారు. మామూలుగా ఉన్నవారికి కంటి అద్దములు లిక్విడ్ అందజేస్తున్నారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చెన్నకేశవులు, వీరాచారి ,గ్రామ పెద్దలు పలువురు పాల్గొన్నారు.

కంటి వెలుగు పథకాన్ని గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ- మిడ్జిల్

గిరిజనులందరూ కంటి వెలుగు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ మంజుల భాస్కర్ నాయక్ తెలిపారు. గురువారం మండలంలోని పెద్దగుండ్ల తండాలో కంటి వెలుగు పథకాన్ని వైద్య సిబ్బందితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గతంలో ఏ ప్రభుత్వాలు కూడా తాండాలలో కంటి వెలుగు పథకాన్ని తీసుకురాలేదని ముఖ్యమంత్రి కేసీఆర్ తాండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా ఏర్పాటుచేసి తండాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. తండాలలోనే ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. వైద్య సిబ్బంది కూడా గిరిజనులందరికి కూడా కంటి పరీక్షలు చేయాలని దృష్టిలోపం ఉన్నవారికి అద్దాలను అందజేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ తిరుపతి నాయక్, కంటి వెలుగు డాక్టర్ శ్రీను, వైద్య సిబ్బంది దేవయ్య, జంగయ్య, నీలమ్మ, ఆశా వర్కర్లు నర్మదా పాల్గొన్నారు.

వీవోఏల సమస్యలు ప్రభుత్వానికి పట్టవా : సీఐటీయూ



నవ తెలంగాణ- జడ్చర్ల

ఐకెపి వివోఏల సమస్యలు ప్రభుత్వానికి పట్టట్లేదని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య విమర్శించారు. గురువారానికి ఐకెపి వీవోఏ ల నిరవధిక సమ్మె 18 రోజుకు చెరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్కీమ్ వర్కర్స్ ను ఎత్తివేసే విధంగా కక్షా పూరితచర్లకు పాల్పడుతుందని మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్తూ చేతులు దులుపుకున్నదని ఆరోపించారు. అలా చేయడం ప్రభుత్వానికి మంచిది కాదని ప్రజల చేత ఓట్లు వేయించుకొని పేద ప్రజలని బజారుపాలు చేయడం తగదని ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం 26,000 ఇవ్వాలని ఐడెంటి కార్డ్స్ ఉద్యోగ భద్రత, సర్ప్ ఉద్యోగులు గా గుర్తించాలని, అర్హత కలవారిని సీసీలుగా ఆరోగ్య బీమా 10 లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వాసియా బేగం రమేష్ రమాదేవి కల్పన భాగ్యలక్ష్మి స్వప్న సాలమ్మ ఫాతిమా అలివేల పాల్గొన్నారు.

బాలానగర్ : రాజాపూర్ గత కొన్ని రోజుల నుండి రాష్ట్రంలో ఐకెపి -వీవోఏలను లను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి వారిని రెగ్యులరైజ్ చేయాలని నిరవధిక సమ్మె చేస్తున్నారు. గురువారంరాజాపూర్ మండల కేంద్రం ఐకెపి -వీవోఏ లు గత 18రోజులగా చేస్తున్న నివేదిక సమ్మెకు మహబూబ్నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధికార ప్రతినిధి జనంపల్లి దుష్యంత్ రెడ్డి విచ్చేసి సంఘీభావం తెలిపారు.సందర్భంగా మాట్లాడుతూ...తమ సమస్యలను పరిష్కారయ్యేంతవరకు సమ్మె కొనసాగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం వెంటనే వీవోఏ ల సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో మండల రమేష్ రెడ్డి,వెంకట్ నాయక్,వెంకట్ అసెంబ్లిసెకరెటరి,ధన్ రాజ్ వార్డు మెంబర్,చెందు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్ల రద్దు కోసం పోరాడాలి : సీఐటీయూ

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

లేబర్ కోడ్ల రద్దు కోసం పోరాడాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి అన్నారు.మేడే వారోత్సవాల్లో భాగంగా గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో దొడ్డలోనిపల్లి పండుగ సాయన్న అడ్డా తెలుగు గేరిలలో మేడే జెండాలను సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి ఆవిష్క రించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడే పోరాటం ఫలితంగా వచ్చిన హక్కులను కేంద్ర బిజెపి ప్రభుత్వం హరిస్తుందన్నారు. 44 చట్టాలను నాలుగు కోడ్స్ గా తెచ్చిందని కార్మిక హక్కులను అన్నింటినీ క్రమంగా తొలగిస్తుం దన్నారు. భవన



నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వరదగాలన్న మాట్లాడుతూ ఎన్నో పోరాటాల ఫలితంగా వచ్చిన కార్మిక చట్టాలను ప్రభుత్వం కాలరాయడం అమానుషమన్నారు. స్వదేశంలోనే విదేశీ చట్టాల అమలవుతున్నట్లు ఉందని ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు మోడీ జమాన మొత్తం కార్మిక వ్యతిరేక విధానాలకు నిలయంగా మారిందన్నారు. సిఐటియు టౌన్ నాయకులు రాజ్ కుమార్ మాట్లాడుతూ కార్మిక హక్కుల రక్షణ కోసం ఉధృతమైన పోరాటాలు నిర్వహించాలన్నారు. 137 సంవత్సరాల క్రితం వచ్చిన ఎనిమిది గంటల పనిని సంఘం పెట్టుకునే హక్కును పోరాడే హక్కులు కాలరాస్తున్న ప్రభుత్వ విధానాలపై కార్మిక వర్గం తిరుగుబాటు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నరసింహులు, రాములు ,ఎల్లయ్య ,పుల్లయ్య ,కుమార్ ,రమేష్ మల్లమ్మ, కేవీపీఎస్ పట్టణ కార్యదర్శి ఆది విష్ణు ,శ్రీను, వెంకటేశు, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మె



నవ తెలంగాణ- మిడ్జిల్

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రెగ్యులర్ చేయాలని వారు చేస్తున్న సమ్మె న్యాయబద్ధమైనదేనని అన్నారు. మిడ్జిల్ మండల కేంద్రంలో జూనియర్ పంచాయితీ కార్యదర్శుల 7వ రోజు నిరవదిక సమ్మె లో భాగంగా పంచాయితీ కార్యదర్శులుకు మద్దతుగా టి.ఏలు శోబా, హర్షిత,అమర్ సింగ్,రవి పాల్గొని మద్దతు తెలిపారు. గ్రామాలభివృద్ధి చెందాలంటే పంచాయతీ కార్యదర్శుల ఎంతో శ్రమ ఉందని ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొచ్చిన పంచాయతీ కార్యదర్శుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శిలు ఇమ్రాన్,నరేష్, అర్షద్,సుదర్శన్,మధు, లాలు, వెంకటేష్,జ్యోతి,విజయ, కృష్ణవేణి,ప్రీతి,శైలజ, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

బాలానగర్ : బాలానగర్ మండల అభివృద్ధి కార్యాలయం ఎదుట గ్రామ కార్యదర్శిల సమ్మె గురువారం పంచాయతీ కార్యదర్శిల సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు 7వా రోజు సమ్మెలో భాగంగా బాలానగర్ మండల్, మహబూబ్ నగర్ జిల్లా క్రమబద్ధీకరణ చేయాలంటూ వినూత్నంగా కార్యదర్శులు గ్రామ పంచాయితీ పరిధిలో రోజు చేస్తున్నటువంటి వారి కార్యక్రమాలు రంగోలి(ముగ్గు) రూపంలో వినూత్నంగా నిరశన తెలియజేస్తూ ప్రభుత్వానికి వేడుకోవడం జరిగింది.. బాలానగర్ జూనియర్ పంచాయితీ/ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు సమ్మెలో పాల్గొన్నారు.

అకాల వర్షం..అపార నష్టం

- నేలకు ఒరిగిన వరిపైర్లు
- ఆదుకోవాలంటూ రైతుల వేడుకలు

అకాల వర్షాలతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. రెండు రోజుల క్రితం కురిసిన అకాల వర్షాలు రైతులను కంటికి కునుకు లేకుండా ఇబ్బందులకు గురిచేశాయని మండలంలోని ఆయా గ్రామాల రైతులు విలపిస్తున్నారు. అకాల వర్షాలు రావడంతో వేసవి దిక్కులు దున్నుకునేందుకు వర్షాలు కురవడం సంతోషమే అయినప్పటికీ రైతులు యాసంగిన పంటలు సాగు చేసి అష్ట కష్టాలు పడుతున్నామంటూ ఆందోళన గురవుతున్నారు

నవతెలంగాణ- కోడేరు

కోడేరు మండలంలోని తీగలపల్లి బాబాయిపల్లి జనంపల్లి బాడుగ దిన్నె రాజాపూర్ గామాల్లో రైతులు వరి పంటను సాగుచేశారు. అకాల



వర్షాలు వచ్చి రైతుల పంటలు నేలకు ఒరిగింది. వరి పంట నేలకొరగడంతో పలువురు రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు. చేతికి వచ్చిన పంట కోయకముందే వర్షాలు కురవడంతో వరి పంటలు ఈదురు గాలులకు, వర్ష బీభత్సానికి నేలకొరగడంతో తీవ్ర నష్టం వాటిల్లడమేగాక వరి పంట కోయాలన్న నేలకొరిగిన పంటతో తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయంటూ రైతులు విచారం వ్యక్తం చేస్తున్నారు.యాసంగి కాలంలో సాగుచేసిన రైతులకు పంట నష్ట పరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.

రైతులను ఆదుకోవాలి



రైతులు యాసంగి కాలంలో వరిపై ర్లు సాగు చేయడంతో అకాల వర్షాల కారణంగా ఈదురు గాలులతో వరి పంట లు నేలకు ఒరిగి చేతికొచ్చిన పంటలు ఆగమయ్యాయి. ప్రభుత్వం తక్షణమే ప్రతి రైతును గుర్తించి ఎంత నష్ట పరిహారం చెల్లించాలి.

పి.నరసింహ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి

నష్టపరిహారం చెల్లించాలి



ప్రభుత్వం యాసంగి కాలంలో సాగుచేసిన రైతులను ఆదుకునే ందుకు నష్టపరిహారం చెల్లించాలి. అకాల వర్షాల కారణంగా ప్రతి రైతు నష్టపోయాడు. నేను సాగు చేసిన నాలుగు ఎకరాల్లో వరి పైరు ఈదురుగాళ్లకు, వర్షాలకు పూర్తిగా నేలమట్టం కావడంతో పూర్తిగా తడిసిపోయి నష్టం వాటిల్లింది.

బాలపీరు, బాడుగ దిన్నె

8న నిరుద్యోగుల నిరసన

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

నిరుద్యోగులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని డీసీసీ అధ్యక్షుడు జి.మధుసూదన్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిరుద్యోగుల్లో భరోసా కల్పించడానికే టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో నిరుద్యోగ నిరసన ర్యాలీలు చేపడుతున్నట్లు తెలిఆరు. ఈనెల 8వ తేదీన హైదరాబాద్ లోని సరూర్ నగర్ స్టేడియంలో భారీ ఎత్తున నిరుద్యోగ నిరసన ర్యాలీ, సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీలో జిల్లాలోని నిరుద్యోగ యువత, మేధావులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

ఐటీ కారిడార్లో ఎన్ని కంపెనీలు వచ్చాయె చెప్పాలి....

ఈనెల 6న జిల్లా కేంద్రంలోని ఐటీ కారిడార్ ప్రారంభోత్సవానికి మంత్రి



కేటీఆర్ వస్తున్నారని, ఇప్పటివరకు ఎన్ని కంపెనీలు వచ్చాయో కేటీఆర్ సమాధానం చెప్పాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎస్.వినోద్‌కుమార్ డిమాండ్ చేశారు. గతంలో డబుల్ బెడ్రూం ల ప్రారంభోత్సవానికి కేటీఆర్ వచ్చారని గుర్తుచేశారు.ఇప్పటివరకు ఎంతమంది పేదలకు ఇచ్చారో సమాధానం చెప్పి జిల్లాకు రావాలన్నారు. కల్తీకల్లు తాగి మృతిచెందిన కుటుంబసభ్యులకు రూ.10లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, నాయకులు చంద్రకుమార్ గౌడ్, జహీర్ అఖ్తర్, లక్ష్మణ్ యాదవ్, రాములు యాదవ్, అవేజ్ పాల్గొన్నారు.

ఎండలు బాబోయ్ ఎండలు

నవతెలంగాణ బాలానగర్



బాలానగర్ మండలంలో గత నాలుగు రోజుల నుండి విపరీతమైన మండుటెండలు రావటంతో ప్రజలు బయటకు వెళ్లాలంటే భయాందోళన చెందుతున్నారు. అప్పుడప్పుడు మేఘాలు కమ్మిన ఎండలు మండటంతో బాటసారులు తలపై ముఖం వరకు చున్నీలు కప్పుకొని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొన్నది. జాతీయ రహదారిపై వాహనాలు ఎండలకు చెట్ల నీడలకు వాహనాలను పెట్టుకొని విశ్రాంతి తీసుకుంటున్నారు .రాత్రి సమయంలో ఎక్కువగా ప్రయాణం చేస్తూ ఉదయం నీడ చూచి చెట్ల కింద వాహనాలను నిలుపుకొని విశ్రాంతి తీసుకుంటున్నట్లు డ్రైవర్లు చెప్పారు. ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగస్తులు బస్సు దిగి నడుచుకుంటూ వెళ్లే సమయంలో ఇవేమీ ఉండాలని ఆందోళన చెందుతున్నారు .జాతీయ రహదారి పైన వాహనాలు కూడా తిరగడం తగ్గినట్లు ఉన్నాయని వాహనదారులు తెలిపారు.

మనిషికి సహాయం చేయడం నేర్చుకోవాలి

- ఉమ్మడి మండల జేఏసీ కన్వీనర్ విజయ్ కుమార్ మాదిగ



నవ తెలంగాణ- మిడ్జిల్

ఆపదలో ఉన్నప్పుడు ఆదుకోవడం తోటి మనిషికి సహాయం చేయడం నేర్చుకోవాలని ఉమ్మడి మండల్ జేఏసీ కన్వీనర్ విజయ్ కుమార్ మాదిగ అన్నారు. గురువారం మండలంలోని వాడ్యాల గ్రామానికి చెందిన ఆనెగళ్ల ఎల్లమ్మ అనారోగ్యంతో బాధపడుతు మృతి చెందారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వాడ్యాల విజయ్ కుమార్ 5000 రూపాయలు మృతురాలి కుటుంబానికి మాజీ సర్పంచ్ వెంకటేష్ గౌడ్ తో కలిసి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బీర్ల మల్లయ్య, జంగయ్య, మంగలి రమేష్, గడ్డల రమేష్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే హాజరు



నవతెలంగాణ - తాడూర్

తాడూరు మండల పరిధిలోని పలు వివాహ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి మండలం పరిధిలోని వివాహ కార్యక్రమాలకు హాజరై నూతన వధువులను వరువులను ఆశీర్వదించారు. అనంతరం వివిధ వ్యాధులతో బాధపడుతున్న వారిని పరామర్శించే వారికి నేనున్నానని భరోసా కల్పించారు .సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎల్వోసీద్వారా ఆదుకుంటామని ధైర్యం కల్పించారు. అనంతరం సిస్టవాడ గ్రామంలో శిరీష వాడ గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవంలో పాల్గొన్నారు ఆయన వెంట పార్టీ అధ్యక్షులు యర రమేష్ సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు బొడ్డు రమణ రైతు బంధు మండలాధ్యక్షుడు తిరుపతిరెడ్డి అనుపటి శ్రీనివాసులు గౌరీ కుమారు తదితరులు పాల్గొన్నారు.

ఆడకూతుర్ల వివాహాలకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ -రాజాపూర్

రాజాపూర్ మండలంలోని తిర్మలపూర్ గ్రామ పంచాయతీలో కావలి యాదయ్య కూతురు దీపిక ,2) కొత్త జంగయ్య కూతురు మాధవి, గోబరియా కూతురు సునీత వివాహానికి10,000/- రూపాయలు యువసేన సభ్యుల ద్వారా ఆర్థిక సహాయన్ని యువనాయకులు ద్వారా యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అందించారు. కార్యక్రమంలో అభిమన్యు యువసేన మండల్ అధ్యక్షులు రామకృష్ణ గౌడ్, ఇస్తారయ్య, ఎన్నం కుమార్, శ్రీనివాస్ రెడ్డి, కావలి విష్ణు, ప్రభాకర్, యాదయ్య, చుక్క మల్లేష్, కావలి రాజు, మల్లయ్య, రవి,రాములు, నర్సింహులు, నాయకులు, యువసేన నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

18వ రోజుకు చేరిన వీఓఏల సమ్మె



కొత్తకోట/ఆత్మకూరు : వీవోఏల సమ్మె గురువారం నాటికి 18 వ రోజుకు చేరుకుంది. వీవోఏలకు మద్దతుగా సీఐటీయూ నిలిచింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోపాల్ కృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వీవోఏల సమస్యలను పరిష్కరించి ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు రూ. 26వేలు నెలకు చెల్లించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఐకేపీ వీఓఏల శ్రమను దోచుకుంటు న్నారన్నారు. సెర్ప్ నుంచి గుర్తింపు కార్డులు ఇవ్వాలని, అర్హులైన ఐకేపీ వీఓఏలను సీసీలుగా నియమించాలన్నారు. సమ్మె డిమాండ్లను పరిష్కరించాలనిడిమాండ్ చేశారు. అలాగే అమరచింత పట్టణంలో మహిళా సంఘం దగ్గర కొనసాగుతున్న సమ్మె కు మద్దతుగా బుధవారం తెలంగాణ వ్యవసాయ కార్మికులు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మద్దతు తెలిపి మాట్లాడారు. ఆయా కార్యక్రమాల్లో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, వీవోఏల మండల అధ్యక్షులు నరసింహ, అనిత, మంజులత, శివాని, విమల, శారద, శిరీష, వీవోల సంఘం మండల అధ్యక్షులు రంగన్న ,కార్యదర్శి పావని, రామలక్ష్మమ్మ, చంద్రశేఖర్, రజిత ,ప్రభావతి, సునీత, మాధవి ,రమాదేవి, శివుడు తదితరులు పాల్గొన్నారు.

క్రమబద్దీకరణ గడువు పొడిగింపు

ఆత్మకూర్ : ప్రభుత్వ ఉత్తర్వులు 58 , 59 ప్రకారం యాజమాన్య హక్కు లేని స్థలం రెగ్యులైజేషన్(క్రమబద్దీకరణ)కు గడువు పొడిగించినట్లు తాహసీల్దార్ సింధుజ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. చివరి తేదీ 31 మే 2023 వరకు అవ కాశం కలగని తెలిపారు.10 సంవత్సరాలు క్రితం పొం దిన ఆధార్ కార్డులు అప్డేషన్ (నవీ కరణ) చేయాలని లేకుంటే ఆధార్ కార్డులు ఆమోదింపబడవని, అధికారులు నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం మీ మీ గ్రామంలో క్యాంప్ ఏర్పాటును ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. 18 సంవ త్సరాలు నిండిన వ్యక్తులు అందరూ ఓటర్ నమోదు తప్పనిసరిగా ఫారంబి 6, నమోదు చేసుకోవాలని ,ఇదివరకు ఓటర్ గుర్తింపు కార్డు ఉన్నవారు ఏమైనా సవరణలు ఉన్నచో సంబంధిత బీఎల్ వో (బూత్ లెవెల్ అధికారి) వద్ద సరైన ఆధార ధ్రువపత్రాలను సమర్పించి ఫారం బి8 నందు మీ వివరాలను సరి చేసుకోవాలని సూచించారు.

‘ఉపాధి’ని ఎత్తివేసేందుకు బీజేపీ కుట్ర

- జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల ఆంజనేయులు



వీపనగండ్ల : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేసేందుకు కుట్ర చేస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల ఆంజనేయులు అన్నారు. మండలంలోని సంగినేనిపల్లి గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి పని ప్రదేశంలో కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల ఆంజనేయులు మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్రప్రభుత్వం పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకున్న తర్వాత ఉపాధి కూలీలకు పని భారాన్ని పెంచుతూ తక్కువ కూలి అందిస్తూ నీటి సౌకర్యం , పనిముట్లు, సమ్మర్ అలవెన్స్ల డబ్బులు , రవాణా డబ్బులను ఇవ్వకుండా రద్దు చేసిందన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ఉపాధిలో పనిచేస్తున్న కూలీలకు కూలి రేట్లు పెంచకుండా పని దినాలను పెంచకుండా గత సౌకర్యాలను కూడా కల్పించకుండా పని ప్రదేశంలో నుంచి ఫోటో ఫ్రాక్చర్ ను పంపే విధానం కూలీలకు భారం కూలీలకు న్యాయం జరిగే పరిస్థితి లేదన్నారు రకరకాల నిబంధనలు పెట్టి కంటే కూలీల కడుపు నింపే విధంగా కూలీలకు సౌకర్యాలను కల్పించి, తప్పనిసరిగా 15 రోజులకు ఒకసారి కూలీల పూర్తి పేమెంట్ చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు అదే విధంగా గత సంవత్సరం పెండింగ్లో ఉన్న డబ్బులు ఈ సంవత్సరం ప్రారంభం అయిన నుంచి నేటికీ కూలీలకు డబ్బులు రాలేదన్నారు ఉపాధి పథకానికి నిధులు తగ్గించి పథకం నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు వ్యవసాయ కూలీలపై ఏమాత్రం ప్రేమ ఉన్న కేంద్ర ప్రభుత్వం కూలీలకు 600 రూపాయలు వంద రోజుల నుంచి 200 రోజుల పని దినాలు పెంచాలని డిమాండ్ చేశారు. సమ్మర్ అలవెన్స్లను యధావిధిగా కొనసాగించాలన్నారు డిమాండ్ల సాధన కోసం 16వ తేదీన కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని ఉపాధి కూలీలు పెద్ద ఎత్తున హాజరై ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వేసా కార్మిక సంఘం గ్రామ కమిటీ సభ్యులు శేఖర్ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

‘కంటివెలుగు’ సద్వినియోగం చేసుకోవాలి



వీపనగండ్ల : కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ ఎద్దుల అరుణ సురేందర్ రెడ్డి, మండల వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. గురువారం మండలంలోని పుల్గర్ చర్ల గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18ఏళ్ల పైబడిన వారందరూ కంటిపరీక్షలు నిర్వహించు కోవాలని,అవసరమైనవారికి ఉచితంగా అద్దాలు, మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఆపరేషన్లు కూడా చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్ర మాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్యాంపు డాక్టర్ రాజ శేఖర్, హెచ్ ఈ0, సువర్ణ ఏఎన్ఎం సున ంద అంగన్వాడీ కార్యకర్తలు, ఆశాకార్యకర్తలు,వైద్యసిబ్బంది, బీఆర్ఎస్ నాయకులు కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పనులు వేగవంతం చేయాలి



వీపనగండ్ల : మన ఊరు – మనబడి పనులను వేగవంతం చేయాలని పంచాయతీరాజ్ శాఖ డీ ఈ చెన్నయ్య అన్నారు. గురువారం మండలంలోని కల్వరాల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఊరు మనబడి, గదుల నిర్మాణం , డైనింగ్ హాల్ పనులను డీ ఈ పరిశీలించారు. మిగిలిన పనులను త్వరితగతిన పూర్తిచేయాలని కాంట్రాక్టర్కు సూచించారు. ఆయన వెంబడి ఎంఈఓ లక్ష్మణ్ నాయక్ తదితరులు ఉన్నారు.

పీఎం శ్రీ ఎంపికైన వీపనగండ్ల పాఠశాల

వీపనగండ్ల : మండల కేంద్రంలోని ఎంపీ పీఎస్ఎం ఆర్ సీ పాఠశాల కేంద్ర ప్రభుత్వం పీఎం శ్రీ పథకంలోకి ఎంపిక కావడం జరిగిందని ఎంఈఓ లక్ష్మణ్ నాయక్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యాభివృద్ధిలో భాగంగా పీఎం శ్రీ అనే పథకం కింద తెలంగాణ రాష్ట్రంలో కొన్ని పాఠశాలలను ఎంపిక చేయడం జరిగిందన్నారు.ఈ పథకంలో భాగంగా వీపన గండ్ల మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ ఎం ఆర్ సీ పాఠశాల ఒకటి అన్నారు. ఎంపికైన పాఠశాలలో ఎల్ఈడీ లైట్స్ ,సోలార్ ప్యానల్, పోషకార తోటల పెంపకం,ప్లాస్టిక్ రహిత వ్యర్థ పదార్థాల నిర్వహణ, సొంత భవనాలు, నీటి సం ్షణ, పర్యావరణ చర్యలు, డిజిటల్ గ్రంథాలయం పోషకాహార తోటల ఒంటి కార్యక్రమాలు చేపట్టాల్సి ఉంటుందన్నారు. పాఠశాల ఎంపిక కావడం పట్లఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

బీఆర్ఎస్ కేంద్ర కార్యాలయ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ఆల



కొత్తకోట : న్యూ ఢిల్లీ వసంత విహార్లో నూతనంగా నిర్మించిన బీఆర్ఎస్ కేంద్ర కార్యాలయం ప్రారంభం, వాస్తు పూజ మహోత్సవంలో దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. బీఆర్ఎస్ అధినేత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు కే చంద్రశేఖర్ రావు, మంత్రి వర్యులు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మంత్రివర్యులు శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డి లకు శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ కేంద్రంలో కూడా అధికారంలోకి రావాలని ఆకాక్షించారు.

సీనియర్ మేట్లను ఫీల్డ్ అసిస్టెంట్లుగా గుర్తించాలి

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్. రాజు



కొత్తకోట/ ఆత్మకూరు : సీనియర్ మేట్లను ఫీల్డ్ అసిస్టెంట్ గా గుర్తించి ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రాజుడిమాండ్ చేశారు. గురువారం మదనాపురం మండలం గోపంపేట గ్రామంలో ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్ రాజు మాట్లాడుతూ కూలీలకు గత రెండు నెలల కూలీ డబ్బులు పెండింగ్లో ఉన్నాయని వాటిని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. రోజుకూలి రూ.100లు మాత్రమే వస్తుందని ప్రభుత్వం నిర్ణయించిన 272 రూపాయలు ఎవరికి రావడం లేదని మండిపడ్డారు. కొల తలతో సంబంధం లేకుండా రోజు కూలి 600 ఇవ్వాలని సంవత్సరానికి ?200 పని దినాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం మండ లంలో ఉన్న కొత్త పాత గ్రామపంచాయతీలో సీనియర్ మేట్లుగా పనిచేస్తున్న వారిని ఫీల్డ్ అసిస్టెంట్లుగా తీసుకోవాలని ఎంపీడీవో కు వినతిపత్రం అంద జేశారు. ఈ కార్యక్రమంలో రామచందర్, సురేష్, మోహన్, భాస్కర్, లక్ష్మణ్ నాయక్, నరసింహ గౌడ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పంటల వివరాలు నమోదు చేయాలి



ఆత్మకూరు : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన పంటలను కొత్తకోట వ్యవసాయ సంచాలకులు దామోదర్ ఆత్మకూరు, అమరచింత మండలాలలో బుధవారం పర్యటించారు. సింగంపేట, జూరాల, గ్రామాల్లోని పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దెబ్బతిన్న పంటలను పరిశీలించి నమోదు చేయాలని వ్యవసాయ విస్తరణ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా రాబోయే మూడు రోజులలో భారీ వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ తెలిపినట్లు పేర్కొన్నారు. రైతులు త్వరగా కోతలు ముగించాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి వినయ్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారులు, శివశంకర్ ,హరిత, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

దేశాయి మురళీధర్‌రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో పౌష్టికాహార కిట్ల పంపిణీ



ఆత్మకూరు : అమరచింత పట్టణంలోని దేశాయి మురళీధర్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని టీబీ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార కిట్లను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దేశాయ్ ప్రకాశ్ రెడ్డి సేవాసమితి అధ్యక్షులు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా వైస్ చైర్మన్ సయ్యద్ కలం పాషా మాట్లాడుతూ.. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల సూచన మేరకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు రాష్ట్ర గవర్నర్ తమిళిసై సుందర్ రాజన్ ఆదేశాల మేరకూ.. టీబీ వ్యాధిగ్రస్తులకు దాతల సహకారంతో పౌష్టి కాహారం అందించాలని అన్నారు. వ్యాధిగ్రస్తులకు అం డగా ఉండాలని టీబీ రహిత సమాజాన్ని నిర్మించాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీలకు ఆదేశాలు జారీ చేయడంతో జిల్లా కలెక్టర్ , దేశాయ్ ప్రకాశ్ రెడ్డికి అమరచింత మండల పరిధిలో ఉన్న వ్యాధిగ్రస్తులకు పౌష్టికా హారం అందించాలని కోరడంతో వెంటనే స్పందించి 23 మంది టీబీ వ్యాధిగ్రస్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రమేష్ ముదిరాజ్ ,డాక్టర్ నిసార్, డాక్టర్ వసంత ,హెల్త్ సూపర్వైజర్ సురేందర్ గౌడ్, సామ్రాజ్యలక్ష్మి ,రెడ్‌క్రాస్ సభ్యులు శ్యామ్, ఏఎన్ఎంలు, ఆశా కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైకి సన్మానం

కొత్తకోట : కొత్తకోటకి నూతనంగా వచ్చిన సబ్ ఇన్స్పెక్టర్ మంజునాథ్‌రెడ్డిని తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి గాడిల నవీన్ గురువారం మర్యాద పూర్వ కంగా కలిసి స్వాగతంపలికారు. శాలువా తో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

నిబంధనల మేరకు.. పనులు చేపట్టాలి



వీపనగండ్ల : నిబంధనల ప్రకారం పనులు చేపట్టాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శ్రావణ్‌కుమార్ అన్నారు. గురువారం మండలంలోని వల్లభాపురం గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న ఫీడర్ ఛానల్, పూడికతీత, పొదల తొలగింపు చేపడుతున్న పనులను ఆయన పరిశీలించారు. నిబంధనలు, కొలతల ప్రకారం పనులు చేపట్టాలని, నిర్ల క్ష్యంగా వ్యవహరిస్తే సంబంధిత శాఖ అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పల్లె ప్రకృతి వనం, నర్సరీని పరిశీలించారు. నర్సరీలో కలుపు నివారణ చేపట్టి కంపోస్టు ఎరువు వాడాలని సూచించారు. సెగ్రీ గ్గేషన్ షెడ్డు పరిశీలించి కంపోస్ట్ ఎరువు తయారు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కతలప్ప, ఏపీవో శేఖర్ గౌడ్, టీ ఏ గంగాధర్, ఫీల్డ్ అసిస్టెంట్ రెడ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ నవీకరణ చేసుకోండి : తాహసీల్దార్

ఆత్మకూరు : అమరచింత పట్టణ, మండలంలోని గ్రామాల్లో ప్రజలు తమ ఆధార్ కార్డులను అప్డేషన్(నవీకరణ) చేసుకోవాలని తాహసీల్దార్ షేక్ చాంద్ పాషా గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు తమ ఆధార్ కార్డులు 2010 నుంచి 2018 మధ్య ఆధార్ పొందిన వారు నవీకరణ చేసుకోవాలని కోరారు. మండలంలోని వివిధ తేదీలలో ఆయా ప్రాంతాలలో వివరాలు తెలియజేశారు. ఈ నెల 5న డీఎంఆర్ఎం పాఠశాలలో, 6 నుంచి 8 వరకు ప్రాథమిక పాఠశాల కొత్త ఎస్సీ కాలనీలో, 9 ,10, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అమర చింతలో, 11 ,12 నందిమల్ల, 16,17 మిట్ట నందిమల్ల, 18,19 నాగల్ కడుమూర్, 20న పాంరెడ్డిపల్లి , 23,24 ధర్మపురం, 26,27 సింగంపేట, 29 కిష్టంపల్లి ,30,31 చంద్రఘడ్ ,జూన్ 1, 2 మస్తీపురం , 03 నందిమల్ల ఎక్స్ రోడ్, 5,6 కొంకణ్ వానిపల్లి , 07 చంద్ర నాయక్ తండా ,8 చింత రెడ్డి పల్లి, గ్రామాలలో ఆధార్ అప్డేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయా గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆధార్ కార్డుకు, తేదీ కార్డు నందు పక్క భాగంలో ఉంటుందని పేర్కొన్నారు.

ముత్తూట్ ఫైనాన్స్ ప్రారంభం



ఆత్మకూరు : పట్టణంలోని ఏం.వీ.రామన్ హైస్కూల్ రోడ్డులో గల శంశీర్ కాంప్లెక్స్ నందు నూతన ముత్తూట్ ఫైనాన్స్ కార్యాల యాన్ని మున్సి పల్ చైర్‌పర్సన్ గాయత్రీరవికుమార్ గురు వారం ప్రారం భించారు. ఈ కార్యక్ర మంలో కమిషనర్ రమేష్ , మాజీ ఎంపీపీ శ్రీధర్ గౌడ్ ,కౌన్సిలర్లు రామకృష్ణ ,తబ్బుం మొసిన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ యా దవ్ ,నాయకులుగడ్డమీద శ్రీనివాసులు, దండు శ్రీనివాసులు,సిరాజ్ పాల్గొన్నారు.

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు Arumala Ravindar S/o Arumala Ramulu, వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 05-05-2023 నుండి 11-05-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential House open plot belongs to the H.No.15-122/A/1,extent 111.47 sq.yards situated within the limits of Atmakur village & Mandal,Wanaparthy Dist.,**boundedby ;**
East:open place of others
West:open place of others
North:20 ft road
South:open place of others

ADVOCATE
K. CHANDRA MOULI
MAhaboob nagar
cell no : 9440330760

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు Marka krishnamurthy S/o marka Ramulu, వారికి ఇచ్చు LOAN వ్యవ హారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 05-05-2023 నుండి 11-05-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలి యజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential House No.1-79,extent 242.47 sq.yards,RCC roof plinth area 460.60 sq. fts.,cement sheet,situated within the limits of Pamreddypally Village,Atmakur Mandal,Wanaparthy Dist.,**boundedby ;**
East:open place of Anjaneyulu
West: Road
North:15 ft road leading to Anjaneya Swamy temple
South:open place of Member Buchanna

ADVOCATE
K. CHANDRA MOULI
MAhaboob nagar
cell no : 9440330760

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్.వారు బాదం. తిరుపతయ్య S/o బాల్ చంద్రయ్య వయస్సు 32సం॥ వారికి ఇచ్చు LO AN వ్యవ హారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 05-05-2023 నుండి 11-05-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

ఆస్తి వివరములు

రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్ మహబూబ్‌నగర్,సబ్ డిస్ట్రిక్ట్ అచ్చంపేట,అచ్చంపేట తాలూకా,బల్మూర్ మండలం,పొలిశెట్టి పల్లి గ్రామ పంచాయతీ,పొలిశెట్టి పల్లి శివారు లోగల స.నెం.117/అ,117/ఇ,118/అ,118/ఇ,118/ఈ,లో గల ప్లాట్ నెం.18 విస్తీర్ణం 121.00 చ॥గ॥ & ప్లాట్ నెం.23 విస్తీర్ణం 121.00 చ॥గ॥=242.00 చ॥గ॥=202.30 చ॥మీ॥

(ప్లాట్ నెం.18 వరకు)
హద్దులు; తూర్పు ; 25' రోడ్
పడమర ; ప్లాట్ నెం.23.
ఉత్తరం ; ప్లాట్ నెం.19.
దక్షిణం ; ప్లాట్ నెం.17.
(ప్లాట్ నెం.23 వరకు)
ప్లాట్ నెం.18.
25' రోడ్
ప్లాట్ నెం.22.
ప్లాట్ నెం.24.

ADVOCATE
K. CHANDRA MOULI
MAhaboob nagar
cell no : 9440330760

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు K.Shesha chary S/o K.Ramulu, వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 05-05-2023 నుండి 11-05-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

Shop bearing No.9-180,9-179,extent 67.18 sq.yards situated within the limits of main road,Atmakur village & Mandal,Wanaparthy Dist.,**boundedby ;**
East:shop No.9-178
West:7.6 ft sheri
North:18 ft CC road
South:shop No.9-181

ADVOCATE
K. CHANDRA MOULI
MAhaboob nagar
cell no : 9440330760

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు Nelikonda Suresh Goud S/o Nelikonda Narasimha, వారికి ఇచ్చు LO AN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 05-05-2023 నుండి 11-05-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

House No.20-93(old),20-386(new),total extent 64.17 sq.yards,RCC roof plinth area 349 sq.fts,situated within the limits of Teachers colony,Achamept town,Nagarkurnool Dist.,**bounded by ;**
East: Road
West:plot of Raghuram Singh
North: House of Punnareddy
South: House of Shekar Goud

ADVOCATE
K. CHANDRA MOULI
MAhaboob nagar
cell no : 9440330760

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు Syed Iqbal S/o Syed Sharfuddin , వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 05-05-2023 నుండి 11-05-2023 వర కు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

House bearing No.1-76,total extent 293.33 sq.yards,Wood roof plinth area 300 s.fts.,situated within the limits of Jonnalaboguds Village,Peddakothapally Mandal, Nagarkurnool Dist.,**boun dedby ;**
East: House of T.Raman Goud
West:road
North:open place of Bheeraiah
South: Road

ADVOCATE
K. CHANDRA MOULI
MAhaboob nagar
cell no : 9440330760

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు Malle Prakash S/o Malle Gaddaiah, వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 05-05-2023 నుండి 11-05-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

Open plot No.7/part & 9/part,in sy.no.193/EE,total extent 144.44 sq.yards,situated within the limits of Srirangapuram shivar of Wanaparthy Mandal & Dist.,**bounded by ;**
East:20 ft road
West:20 ft road
North:plot No.9/part
South:plot No.7/part

ADVOCATE
K. CHANDRA MOULI
MAhaboob nagar
cell no : 9440330760

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు Mangali Shailaja W/o Mangali Raju, వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 05-05-2023 నుండి 11-05-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

House Open plot No.36 part-B,in Sy No.66,total extent 100 sq yards,situated within the limits of Naganool village,Nagarkurnool Mandal, Nagarkurnool Dist.,**bounded by ;**
East:20 ft road
West:plot No.35
North:plot No.37
South:plot No.36 part-A

ADVOCATE
K. CHANDRA MOULI
MAhaboob nagar
cell no : 9440330760

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్, కల్వకుర్తి
నాగర్‌కర్నూల్ జిల్లా
శుక్రవారం 5 మే 2023

ప్రతి ఒక్కరు స్వచ్ఛ సర్వేక్షన్ పాటించాలి..

• డీఎల్‌పిఓ పాండరీనాథ్.

నవ తెలంగాణ - ఊరుకొండ

ప్రతి ఒక్కరూ తమ తమ ఇళ్ల వద్ద స్వచ్ఛ సర్వేక్షన్ విధిగా పాటించాలని డిఎల్ పీఓ పాండరీనాథ్ అన్నారు. గురువారం ఊరుకొండ మండల పరిధిలోని తిమ్మన్నపల్లి గ్రామంలో స్వచ్ఛ సర్వేక్షన్ సర్వే పనులను ఆకస్మికంగా పర్యవేక్షించారు. గ్రామంలోని పురవీధుల గుండా తిరుగుతూ.. గ్రామంలో ప్రతినిత్యం నిర్వహిస్తున్న చెత్త సేకరించే విధానం, ట్రాక్టర్ ద్వారా చెత్తను సెగ్రిగేషన్ షెడ్డుకు తరలిస్తున్న విధానాన్ని తెలిపారు. మురుగు నీరు పారుదల గురించి, గ్రామంలో పారిశుద్ధ్య పనులు ఏ విధంగా జరుగుతున్నాయని గ్రామ ప్రజలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పాతర్ల సుదర్శన్, ఎంపీడీవో ప్రభాకర్, ఎంపీఓ వెంకటేష్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ కు ఇద్దరు విద్యార్థుల కేటాయింపు

• అదనపు కలెక్టర్ ఎస్ మోతిలాల్



కందనూలు : హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ (బేగంపేట్,రామాంతాపూర్)లో 2023-24 విద్యా సంవత్సరానికి ఒకటో తరగతిలో ప్రవేశం కోసం నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన షెడ్యూల్డ్ కులాల నుండి దరఖాస్తు చేసుకున్న విద్యార్థులను లక్కీ డిప్ ద్వారా ఇద్దరు విద్యార్థులకు సీట్లు కేటాయించారు. గురువారం కలెక్టరేట్‌లోని ప్రజావాణి సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ మోతిలాల్ సభావత్ ఆధ్వర్యంలో లక్కీడ్రా నిర్వహించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా నుండి 47 మంది విద్యార్థులు హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లకు దరఖాస్తు చేసుకోగా ఇద్దరు విద్యార్థు లను లక్కీ డిప్ ద్వారా ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థానంలోకి రావాలని ఆయన ఆకాంక్షించారు.విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి రామ్ లాల్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు డబుల్ బెడ్రూం లబ్దిదారుల ఎంపిక

అచ్చంపేట : అచ్చంపేట పట్టణంలోని పటేల్ ఫంక్షన్ హాల్‌లో డబుల్ బెడ్రూం లబ్దిదా రుల ఎంపిక శుక్రవారం ఉదయం 10 గంటలకు డ్రా పద్దతిలో నిర్వహించ బడునని అచ్చంపేట తహశీల్దార్ జే. కృష్ణయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జాబితాలో ఉన్న అభ్యర్థులు సమయానికి పటేల్ ఫంక్షన్ హాల్‌కు రావాలని కోరారు. కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, పాత్రికేయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తహశీల్దార్ జే. కృష్ణయ్య కోరారు.

ప్రాజెక్టు వర్క్ రాష్ట్రస్థాయి జిజ్ఞాస స్టూడెంట్ స్టడీ ప్రాజెక్టుకు విద్యార్థులు ఎంపిక

నవతెలంగాణ కందనూలు



నాగర్ కర్నూల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సైన్స్ విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టు వర్క్ రాష్ట్రస్థాయి జిజ్ఞాస స్టూడెంట్ స్టడీ ప్రాజెక్టుకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ కమర్ షాజహాన్ సుల్తానా తెలిపారు కళాశాలలో గణిత శాస్త్ర విభాగాధిపతి ఎం అంజయ్య పర్యవేక్షణలో విద్యార్థులు ప్రత్యుష సునీత శిరీష సరస్వతి అనిల్ మరియు అనిల్ కుమార్ అప్లికేషన్ ఆఫ్ ఐ గన్ వాల్యూస్ అనే అంశంపై ప్రాజెక్టు వర్క్ చేశారని తెలిపారు హైదరాబాద్ ఖైరతాబాద్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాష్ట్రస్థాయి కార్యక్రమంలో దీనిని ప్రదర్శించడంతో అధికారులు అభినందించి విద్యార్థులకు ప్రశంసా పత్రం లను అందజేశారన్నారు

పద్మశాలి సంఘం సభ్యత్వ నమోదు విజయవంతం



అచ్చంపేట రూరల్ : తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఎన్నికల కోసం రాష్ట్ర అధ్యక్షులు రామ శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేపడుతున్న సభ్యత్వాల నమోదుకు విశేష ఆదరణ లభిస్తుందని పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కోట కిషోర్ తెలిపారు. గురువారం అచ్చంపేట పట్టణం లో పద్మశాలి కమ్యూనిటీ హాల్ లో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కుల బాంధవులు అధిక సంఖ్యలో వచ్చారు. ఒక్కరోజులోనే 300 సభ్యత్వాలు తీసుకొని సభ్యత్వ నమోదును విజయవంతంగా చేశారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి పులిజాల యాదగిరి, జిల్లా అధ్యక్షులు కోట కిషోర్, జిల్లా కన్వీనర్లు పులిజాల రమేష్, దాసపత్రి శకుంతల, వనం పర్వతాలు, బోడ రవీందర్, మ్యాకల సత్యనారాయణ, గుర్రం మల్లికార్జున్, ఎల్లికంటి కృష్ణయ్య, రంగ రాజు, గుర్రం పర్వతాలు, గంజి రమేష్, కోకల సంతోష్ లు పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రిలో జరిగిన ఘటనకు బాధ్యులెవరు - బలైంది ఎవరు ?

• ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ ఆధ్వర్యంలో న్యాయ విచారణ



అచ్చంపేట రూరల్ : ఏప్రిల్ 26న నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట ప్రభుత్వాసుపత్రిలో ప్రసవానికి వచ్చిన పదర మండల కేంద్రానికి చెందిన గర్భిణీ మంజుల కు ఆస్పత్రి సిబ్బంది నిర్లక్ష్యం వల్ల ఆలస్యంగా చేసిన ప్రసవంలో బిడ్డ చనిపోయిన విషయము తెలిసిందే. ఈ ఘటనపై ప్రజాసంఘాల నిరసన ధర్నాలతో అట్టుడికిన నేపథ్యంలో రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ ఆదేశాల మేరకు డిప్యూటీ కమిషనర్ జయరాం రెడ్డి ఏప్రిల్ 27న అచ్చంపేట ఆసుపత్రిలో విచారణ చేపట్టి కమిషనర్ కు నివేదిక పంపించడం జరిగింది. అనంతరం రెండు రోజుల తర్వాత వైద్య విధాన పరిషత్ కమిషనర్ ఆదేశాల మేరకు ఐదు మంది వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకున్నామని వైద్య విధాన పరిషత్ డిప్యూటీ కమిషనర్, అచ్చంపేట ఆసుపత్రి సమన్వయకర్త డాక్టర్ రమేష్ చంద్ర మీడియాకు తెలిపారు. అందులో ఔట్సోర్సింగ్ ఉద్యోగిని బాలింగమ్మను శాశ్వతంగా ఉద్యోగం నుండి తొలగిస్తున్నట్టు, స్టాఫ్ నర్స్ సరోజ, కురువమ్మ స్వీపర్ను సస్పెండ్ చేస్తున్నామని, సూపరింటెండెంట్ డాక్టర్ కృష్ణ, వైద్య నిపుణురాలు స్రవంతి మరో స్టాఫ్ నర్స్ జయమ్మకు షోకాజ్ నోటీసులు ఇచ్చామని మీడియాకు సమాచారం ఇచ్చిన విషయం విధితమే. ఈ ఘటనపై అసలు బాధ్యులను వదిలి అమాయకులను బలి చేశారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విచారణకు వచ్చిన అధికారి అసలు బాధ్యులను వదిలి అమాయకులను బలి చేసే విధంగా తప్పుడు నివేదిక ఇవ్వడం వల్లే అమాయ కులు బలయ్యారని ఆసుపత్రి వర్గాలు ఇటు ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోకుండా అమాయకులను బలి చేయడం ఘోరమైన తప్పిదమని కుల నిర్మూలన పోరాట సమితి లక్ష్మీనారాయణ, ప్రజా పంట్ కార్యవర్గ సభ్యులు అంబయ్య, నిర్వాసితుల ఫోరం సభ్యులు అనిల్, పౌర హక్కుల రాష్ట్ర సంఘం అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ ఆధ్వర్యంలో గురువారం నాడు న్యాయ విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య విధాన పరిషత్ అసలైన బాధ్యులను వదిలిపెట్టి అమాయకులను బలి చేయడం తగదని వారు విమర్శించారు.

జిల్దార్ చెరువుకు సాగునీరు వచ్చే ఏర్పాటు చేయండి

కొల్లాపూర్ : కొల్లాపూర్ మండల పరిధిలోని ముక్కిడిగుండం గ్రామంనీకి వరి కొనుగోలు కేంద్రాల ప్రారంభానికి వచ్చిన ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి కి సీపీఐ(ఎం) పార్టీ ముక్కిడి గుండం గ్రామ శాఖ బృందం జిల్దార్ చెరువుకు సాగునీరు అందించాలని వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి బి బాల పీర్ ,మాజీ ఉపసర్పంచ్ చంద్ర నాయక్ ఉన్నారు.

శ్రీధర్ ఘన సన్మానం

నవతెలంగాణ -కందనూలు



పర్మినెంట్ గా బీసీ సంక్షేమ శాఖ అధికారిగా శ్రీధర్ జీని కొనసాగించాలని బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా కన్వీనర్ డి.అరవింద్ చారి రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో గురువారం నూతనంగా నాగర్ కర్నూల్ జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారిగా శ్రీధర్‌ని బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ ఇంచార్జ్ గా నియమించడం పట్ల బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా కన్వీనర్ డి.అరవింద్ చారి హర్షం వ్యక్తం చేశారు. అనంతరం శాలువాతో. బొకేలతో ఘనంగా సన్మానించారు.నాగర్ కర్నూల్ జిల్లా బిసి పొలిటికల్ జేఏసీ కన్వీనర్ డి.అరవింద్ చారి అన్నారు.

వరి ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలి

• జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్
• మార్కెట్ యార్డ్, కొనుగోలు కేంద్రాల పరిశీలన



నవతెలంగాణ - తెలకపల్లి

వరి ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం తెలకపల్లి మండల కేంద్రంలోని పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, మార్కెట్ యార్డును వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అకాల వర్షం వల్ల ఇప్పటికే రైతులు ఇబ్బందులు పడుతున్నారని, తేమ విషయంలో కొంచెం అటు ఇటు అయిన రైతును ఇబ్బంది పెట్టకుండ కొనుగోలు చేయాలని సూచించారు. తాలు విషయంలో సైతం నిబంధనల మేరకు మాత్రమే తరుగు తీయాలని, క్వింటాలుకు 4 నుంచి 5 కిలోల తరుగు తీయవద్దన్నారు. రైతులకు కొనుగోలు కేంద్రానికి ధాన్యం తెచ్చే రైతులకు అవసరమైన టార్పాలిన్ లు అందజేయాలని సూచించారు. రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లర్లకు పంపించే విధంగా చూసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న రైతులతో మాట్లాడిన కలెక్టర్ వారి సమస్యలు ఏమున్నాయని అడిగి తెలుసుకున్నారు. ధాన్యం తెచ్చిన రైతులు చిన్నయ్య, ఈశ్వర్ మాట్లాడుతూ ఈసారి వెన్నపూస తెగులు వచ్చి పంట దిగుబడి తగ్గిందన్నారు. అదేవిధంగా తెచ్చిన ధాన్యం ఉదయం ఆరబెట్టినా సాయంత్రానికి అకాల వర్షం వచ్చి ధాన్యం తడిచిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తేమ శాతం కొంచెం పెరిగిన తీసుకునే విధంగా అదేశాలివ్వాలని వారు కలెక్టర్ ను కోరారు.రాత్రిపూట ధాన్యం కుప్పలకు పందుల దాడి తప్పడం లేదని ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకునే విధంగా సహకరించాలని కోరారు. స్పందించిన కలెక్టర్ రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా సివిల్ సప్లై అధికారి మోహన్ బాబు, డి.యం. బాల్ రాజ్, తహసీల్దార్ తబితా రాణి, ఎంపీడీవో భాస్కర్, ఏవో సందీప్ కుమార్ రెడ్డి, పిపిసి ఇంచార్జ్ లు, సీఈఓ ధర్మవీర్, జిల్లా అధికారులు మండల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

కంటి వెలుగు ను పకడ్బందీగా నిర్వహించాలి



అచ్చంపేట : ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటి వెలుగు పథకాన్ని అధికారులు పక్కిడి ఇబ్బందిగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కి ఉదయ్ కుమార్ అధికారులకు సూచించారుచూపు మందగించినదని దిగాలు పడకుండా కంటివేలుగు ద్వారా ఉచితంగా కంటి పరీక్షలు, అద్దాలు తీసుకొని సంతోషంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ వృద్ధులకు సూచించారు.గురువారం మండలంలోని చందాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న 2వ విడత కంటివేలుగు కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.శిబిరానికి వచ్చిన వృద్ధులతో కలెక్టర్ ముచ్చటించారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ప్రతి ఒక్కరికి కంటి సమస్య నుండి విముక్తి కల్పించడానికి కంటివేలుగు కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు.శిబిరానికి వచ్చిన వారు సంతృప్తి పడేవిధంగా నాణ్యతతో కూడిన పరీక్షలు చేసి ఖచ్చితత్వంతో కూడిన ప్రమాణాలతో కంటి అద్దాలు ఇవ్వాలని వైద్య అధికారులను ఆదేశించారు. శస్త్ర చికిత్స అవసరం ఉన్న వారిని గుర్తించి వారికి అవగాహన కల్పించి క్యాంపు కు తీసుకువెళ్లి శస్త్ర చికిత్సలు చేయించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీఓ పాండు నాయక్, తహసిల్దార్ కృష్ణయ్య, డిప్యూటీ డి.యంహెచ్.ఓ తారాసింగ్, మెడికల్ ఆఫీసర్ డా.బిక్కు తదితరులు కలెక్టర్ వెంట పాల్గొన్నారు.

నిరాధార ఆరోపణలు మానుకోవాలి

• అఖిల భారత అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు, జిలకర్ర బాలీశ్వరయ్య

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

నిరాధార ఆరోపణలు మానుకోవాలని అఖిల భారత అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు, జిలకర్ర బాలీశ్వరయ్య గురువారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. 1990 సంవత్సరంలో మొట్టమొదటగా అచ్చంపేటలో సంఘం ఫౌండర్‌గా మొదటి అధ్యక్షులుగా అంతటి నర్సింహ్మ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా జిలకర్ర బాలీశ్వరయ్యలతో సంఘం ఏర్పాటుకు అంకురార్పణ జరిగిందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.నాటి నుండి గ్రామ, గ్రామాన ప్రజారం చేసి అచ్చంపేట అసెంబ్లీ నియోజకవర్గం మొత్తం విస్తరింపజేసినామని ఇందులో ఎందరో డాక్టర్లు, ఇంజనీయర్లు, లెక్చరర్స్, విద్యార్థులు, ఉద్యోగులు, విద్యావంతులు, మేధావుల కృషితో రాష్ట్రంలోనే అచ్చంపేటకు ప్రత్యేక స్థానాన్ని తీసుకువచ్చామని అన్నారు. త్వరలోనే నూతన అంబేద్కర్ డివిజన్ కమిటీని వేస్తామని, ప్రస్తుతం సంఘంలో పని చేస్తున్న జిలకర బాలీశ్వరయ్య. పాత్కుల శ్రీశైలం, మీసమోళ్ల ఆనంద్‌లు గత 33 సంవత్సరాలుగా అధ్యక్షులుగా వుంటూ అంబేద్కర్ సంఘాన్ని తమ జాగీర్‌గా భావిస్తున్నారని ఆవేదన తెలిపారు.ఈ మధ్యకాలంలో కొందరు బిఆర్ఎస్ పార్టీ ఏజెంట్లుగా మారిపోయి కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చే దళితబందు పథకం కోసం ఆశపడుతూ సంఘం పేరు చెప్పుకొని ప్రజాప్రతినిధులను తప్పుదారి పట్టిస్తూ వారి స్వలాభాలకు సంఘాన్ని తాకట్టుపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాటి ప్రధాని వీపి సింగ్‌ను ఆదర్శంగా తీసుకున్న మన ముఖ్యమంత్రి కేసీఆర్ అగ్రకులస్తుల్కైనా కాని ప్రపంచంలోనే ప్రసిద్ధి చెందే విధంగా అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడమే కాకుండా నూతన సచివాలయానికి అంబేద్కర్ గారి పేరు పెట్టి అంబేద్కర్ అందరివారని ప్రపంచానికి చాటిచెప్పిన గొప్పవ్యక్తులు అని పొగిడారు. అలాంటి అంబేద్కర్‌ను అచ్చంపేటలో మాల, మాదిగలకే పరిమితం చేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ, మైనార్టీ వర్గాలతో నూతన డివిజన్ కమిటీ వేయాలని నిర్ణయిస్తే ఇబ్బందిగా భావిస్తూ నిరాధారనమైన విమర్శలు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఏది ఏమైనా నూతన అచ్చంపేట డివిజన్ కమిటీని ఏర్పాటు చేస్తామని, ఇందులో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసి వర్గాల ప్రజలే కాక విద్యావంతులు, మేదావులు సహకరించాలని జిలకర బాలీశ్వరయ్య విజ్ఞప్తి చేశారు.

ప్రతి రైతు నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేయాలి : రైతు సంఘం

నవతెలంగాణ- తెలకపల్లి



జిల్లాలోని ప్రతి రైతు పండించిన వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం నాగర్ కర్నూలు జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాసులు అన్నారు గురువారం సాయంత్రం జిల్లా రైతు సంఘం ఆధ్వర్యంలో తెలకపల్లి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో కొనుగోలు కేంద్రాన్ని గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి విషయాలు తెలుసుకున్నారు. అనంతరం రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాసులు మాట్లాడుతూ తెలకపల్లిలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో పర్వతాపూర్ గ్రామ రైతులు దాదాపు 20 మంది వరకు గత 15 రోజుల నుండి వడ్లు తెచ్చి ఆరబెట్టిన తేమ ఎక్కువ ఉందని నెపంతో కొనుగోలు చేయట్లేదని ప్రభుత్వ నిబంధనల ప్రకారంగా ఏ గ్రేడు ధాన్యము 18శాతం తేమ ఉన్న కొనుగోలు చేయాలని నిబంధనలు ఉన్నాయని, నిర్వాహకులు నిబంధనలు తుంగలో తొక్కి కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బందులు పెడుతున్నారని తెలిపారు. అలా కాకుండా తక్షణమే ప్రతి రైతు తెచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే గన్ని బ్యాగులు లారీల కొరత లేకుండా చూడాలని ధాన్యం కొనుగోలు చేసిన వారం రోజుల లోపల రైతు అకౌంట్లో డబ్బులు చెల్లించే విధంగా జిల్లా అధికారులు కొనుగోలు కేంద్రాల నిర్వహకులు కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గోపాస్ లక్ష్మణ్ ,నాయకులు కురుమయ్య, జగదీష్ ,ఈశ్వర్ ,సందీప్ ,పార్వతమ్మ రైతులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో బీసీల లెక్కింపు ఎప్పుడు ?



కందనూలు : రాష్ట్రంలో బీసీల లెక్కింపు ఎప్పుడని జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్ గౌడ్ ప్రశ్నించారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో బీసీ జిల్లా కార్యాలయంలో జిల్లా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులగణను చేపట్టాలని బీసీ కులగలను చేపట్టి లోకల్ బాడీ ఎన్నికల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీల లెక్కలు తీయకుండా నాన్చుతూ ప్రభుత్వం బీసీలను గందరగోళానికి గురి చేస్తుందని మల్లేష్ గౌడ్ విమర్శించారు. ఆయా రాష్ట్రాలతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కూడా బీసీ కులగనన చేపట్టిందని మల్లేష్ గౌడ్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు కాళ్ల నిరంజన్ ,జిల్లా కన్వీనర్ ఎం రవీందర్ గౌడ్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి మూలింటి వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ గౌడ్ ,తిరుపతయ్య సుధాకర్ గౌడ్, రైతు విభాగం అధ్యక్షులు నిరంజన్ యాదవ్ ,యువసేన అధ్యక్షులు నేష లక్ష్మయ్య, నాయకులు కొత్త శ్రీనివాసులు, గంగోజి పరమేష్ పాల్గొన్నారు.

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలి



నవతెలంగాణ- కందనూలు

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాస్ ఆరోపించారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో జరుగుతున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నిరవధిక సమ్మె ఏడో రోజుకు చేరింది ఈ శిబిరంలో వారికి మద్దత్తు ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం జేపీ పంచాయతీ కార్యదర్శులకు కనీస వేతనం అమలు చేయడం కానీ ప్రభుత్వ ఉద్యోగులకు ఇస్తున్నటువంటి సౌకర్యాలు ఏ ఒక్కటి కూడా మీరు కల్పించకపోవడం వీరితో వెట్టి చాకిరి చేస్తున్నారని ఇది హేయమైన చర్య అని అన్నారు. మహిళా కార్యదర్శిలకు ప్రసూతి సెలవులు కూడా 180 ఉండాల్సిన సెలవులను 120 కి కుదించారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలపై ఇలాంటి వివక్షత చూపించడం దుర్మార్గమని అన్నారు జాబ్ చర్టు ఉన్న ఆచరన లో అమలు కావడం లేదని 10 నుండి 12 గంటలు పాటు పని చేస్తున్నారన్నారు. కేవలం గ్రామ కార్యదర్శి చేయాల్సిన పనులే కాకుండా ఇతర పనులను కూడా వీరిపై రుద్ది పనిభారం మోపుతున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించి తన మాట నిలబెట్టుకోవాలన్నారు. లేని పక్షంలో గ్రామ పంచాయతీ కార్యదర్శుల పక్షాన సీఐటీయూ పోరాడుతుందని హెచ్చరించారు

కల్వకుర్తి : సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మెకు ఎఐసిసి సెక్రెటరీ మాజీ ఎమ్మెల్యే వంశీ చందు రెడ్డి గురువారం మద్దతు తెలిపారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో చేపట్టిన దీక్ష సిద్ధానికి చేరుకొని వారికి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని మండిపడ్డారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నాలుగు సంవత్సరాలు దాటిన ఎందుకు పర్మినెంట్ చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయకుమార్ రెడ్డి, నాయకులు శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి చంద్రకాంత్ రెడ్డి, నాయకులు శేఖర్ గోపాల్ పాండు గౌడు పాల్గొన్నారు.





తెలకపల్లి : గ్రామీణ ప్రాంతంలో పని చేస్తున్న జేపిఎస్,ఓఎస్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ గురువారం తెలకపల్లి మండలానికి చెందిన పంచాయతీ కార్యదర్శులు నాగర్ కర్నూలు ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా కమిటీ సభ్యులు భాస్కర్ మాట్లాడుతూ జేపీఎస్ ఓ పి ఎస్ సంబంధం లేకుండా "వన్ నోటిఫికేషన్ వన్ రెగ్యులరైజేషన్ " లో భాగంగా పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులరైజేషన్ చేసి జీవో విడుదల చేయాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి జనార్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రితో మాట్లాడి సమస్యను వివరిస్తానని హామీని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీఎస్ఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు భాస్కర్, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వృత్తిపరమైన శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ అచ్చంపేట

వేసవి శిక్షణ కార్యక్రమంలో భాగంగా కౌమారదశ అమ్మాయిలకు ఇస్తున్న వృత్తిపరమైన శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ సూచించారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో మొత్తం 4 వేసవి వృత్తిపరమైన శిక్షణ కేంద్రాలు నిర్వహిస్తున్నారు.ఇందులో భాగంగా గురువారం పదర మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో కుట్టు శిక్షణ కేంద్రానికి కలెక్టర్ ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి పూర్తి చేసిన, కళాశాలల్లో చదువుకుంటున్న అమ్మాయిలు వేసవి సెలవుల్లో నైపుణ్య , భవిష్యత్తులో ఉపాధి ఇవ్వగలిగే శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి వెంకటలక్ష్మి మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాకు వేసవి శిక్షణ శిబిరాల్లో భాగంగా 4 కేంద్రాలు నెలకొల్పేందుకు స్త్రీ శిశు సంక్షేమ శాఖ ద్వారా అనుమతులు వచ్చాయ్యని వీటిలో ఒకటి పదర లో టైలరింగ్ సెంటర్ కాగా అచ్చంపేట లో బ్యూటీషన్, కొల్లాపూర్, పెద్దకొత్తపల్లి లో టైలరింగ్ కేంద్రాలు పెట్టడం జరుగుతుందన్నారు. 45 రోజుల పాటు ఇచ్చే ఈ శిక్షణ కార్యక్రమంలో అనుభవజ్ఞులైన శిక్షకుల ద్వారా శిక్షణ ఇప్పించడం జరుగుతుందని తెలిపారు. సీడీపీఓ దమయంతి, పదర తహసీల్దార్ సి. కృష్ణయ్య, ఎంపీడీఓ శంకర్ నాయక్ ,అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీల ఉద్యోగులు బదిలీలకు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలి : డీఈఓ

నవతెలంగాణ -కందనూలు



నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న 20 కేజీబీవీలో పనిచేస్తున్న ఉద్యోగులు, ప్రత్యేక అధికా రులు కళాశాలల సబ్జెక్టు పిజి సిఆర్టిలు, సబ్జెక్టు సిఆర్టిలు,పీఈటీలు ఏఎన్ ఎంలు అకౌంటెంట్ల 1.05.2023 నాటికి 2 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకున్న కేజీబీవీల ఉద్యోగులు తమ స్థానాల బదిలీలకు ఆసక్తి ఉన్న వారు ఈనెల6వ తేదీనుంచిఈనెల 9వ తేదీ వరకు https://transfers.cdse. telangana.gov.in% వెబ్ సైట్‌లో ఆన్లైన్ ద్వారా షిఫ్టింగ్ కు దరఖాస్తులు చేసుకోవచ్చని నాగర్ కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవిందరాజులు గురువారం సాయంత్రం ఒక ప్రకటనలోతెలిపారు.

నిరుద్యోగ నిరసన మహాసభను జయప్రదం చేయండి..



నవతెలంగాణ అచ్చంపేట

ఈనెల 8న హైదరాబాద్ నగరంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరుద్యోగ నిరసన మహాసభను జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ వంశీకృష్ణ పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని ఆర్ అండ్ అతిథి గృహంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. నీళ్ల, నిధులు, నియామకాల, పేరుతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులైన యువకుల కుటుంబాలను పాలన ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. 2019 నుంచి ఇప్పటివరకు ఒక్క డీఎస్సీ మాత్రమే నిర్వహించారని, మిగతా శాఖలలో కూడా ఎక్కడ ఉద్యోగాలు భర్తీ చేయలేదన్నారు. ప్రభుత్వం తమ రక్షణ కోసం మాత్రమే పోలీస్ శాఖలో అప్పుడప్పుడు కొన్ని ఉద్యోగాలు భర్తీ చేసుకుంటుందని విమర్శించారు. నిరుద్యోగ భృతి ఇస్తానని ఇవ్వకుండా ముఖ్యమంత్రి కెసిఆర్ నిరుద్యోగులను మోసం చేశాడని అన్నారు. నిరుద్యోగులకు భరోసా కల్పించాలని లక్ష్యంతో పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి సారత్యంలో నిరుద్యోగుల నిరసన మహా బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని జిల్లా నుంచి అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు ,అనుబంధ సంఘాలు, పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నరసయ్య యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, నాయకులు వెంకట్ రెడ్డి, రామనాథం, కాంగ్రెస్ యువజన సంఘం నాయకులు ఖాదర్, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి అంజి యాదవ్, తదితరులు ఉన్నారు.

వీవోఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

నవతెలంగాణ- తెలకపల్లి

వివోఎల సమస్యలను వెంటనే పరిష్కరించి వారికి కనీస వేతనం నెలకు26వేలరూపాయలు చెల్లించాలని కోరుతూ చేపట్టిన సమ్మె దీక్షలు గురువారం18 వ రోజుకు చేరుకున్నాయి ఈ కార్యక్రమంలో వివోఏ ల మండల అధ్యక్షరాలు నాగలక్ష్మి, కార్యదర్శి సుధ, కోశాధికారి మల్లేష్, ఖాజాజి, నీలమ్మ, పరహాతు బేగం, గిరిజ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు విస్మరిస్తే చర్యలు : పీఏసీఎస్ చైర్మన్

నర్వ : ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నర్వ పరిధిలోని రైస్ మిల్లుల్లో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించి రైతులకు ఇబ్బందులు కలిగిస్తే మిల్లర్ల పై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఎపీసీఎస్ చైర్మన్ లక్ష్మి కాంత్ రెడ్డి, మండల వ్యవసా యాదికారి గణేష్ రెడ్డి అన్నారు. గురువారం నర్వ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పరిధిలోని పలు రైస్ మిల్లుల్లో ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ మండల అధ్యక్షులు మండ్ల చిన్నయ్య, అగ్రికల్చర్ ఆఫీసర్ ఏవో గణేష్ రెడ్డి, ఏ ఈ ఓ మహేష్, నర్వ మండలం బీ ఆర్ ఎస్ యూత్ ప్రెసిడెంట్ రామన్ గౌడ్, తెలంగాణ ఉద్యమ నాయకులు లంకాల జనార్ధన్,టి అజిత్ సింహారెడ్డి, పాల్గొన్నారు.

నవతెలంగాణ
గద్వాల, నారాయణపేట
4
శుక్రవారం 5 మే 2023

అంకితభావంతో పనిచేస్తేనే గుర్తింపు : కలెక్టర్



ధరూర్ : అంకితభావంతో పనిచేస్తేనే గుర్తింపు వస్తుందని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. గురువారం జోగుళాంబ గద్వాల జిల్లా లోని కలెక్టర్ చాంబర్ లో ఆఫీస్ సబార్డినేట్‌గా విధులు నిర్వహి ంచే ఎండీ ఫయాజ్ పదవీ విరమణ సందర్భంగా కలెక్టర్ ఆయన్ని శాలు వాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ పదవీ కాలంలో అంకితభావంతో పనిచేసిన ఫయాజ్ను అభిన ందించి భవిష్యత్‌లో ఆయన కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురా రోగ్యా లతో వర్ధిల్లాలని కోరారు. ఈ సందర్భంగా ఫయాజ్ కుటుంబ స భ్యుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్యా లయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆకస్మికంగా సఖి సెంటర్ తనిఖీ



నారాయణపేట టౌన్ : జిల్లా కేంద్రంలోని సఖి సెంటర్ ను కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సఖి సెంటర్ మెయింటెనెన్స్‌ను పరిశీలించారు. తాత్కాలిక వసతిలో ఉన్న బాధిత మహిళలకు కల్పించిన వసతులను అడిగి తెలుసుకుని పరిశీలించారు. సఖి సెంటర్లో కిచెన్ ఏర్పాటు చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. మార్చి, ఏప్రిల్ నెలలో సఖి కేంద్రం నందు నమోదు అయిన ప్రతి కేసును సిబ్బంది ఏవిధంగా పరిష్కరించారు, అన్న విషయాన్ని ఫైల్స్‌ను పరిశీలించారు. గృహ హింస నిరోధక చట్టం సరిగా అమలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. సహజంగా భర్త కౌన్సిలింగ్ రావడానికి తప్పించుకునే ఆలోచనలో ఉంటాడని, అలాంటి వారికి నోటీస్ ఇచ్చి తప్పనిసరిగా కౌన్సెలింగ్కు వచ్చే విధంగా చూడాలని అన్నారు. అవసరమైనచో పోలీస్ వారితో సమన్లు సర్వ్ చేసి అయినా సరే బాధిత మహిళలకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. ఎక్కువ కాలం ఇన్స్టిట్యూట్లో ఉండాల్సి వచ్చిన బాలికలు పది ,ఇంటర్, డిగ్రీలు చదివేలా చూడాలని పేర్కొన్నారు. కేజీబీవీ, గురుకులాలలో చేర్పించాలని సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి ఒక్క బాధిత మహిళ యోగక్షేమాలు ప్రతినెల సఖి సిబ్బంది స్వయంగా తెలుసుకోవాలని, వారిని ప్రత్యక్షంగా కలవడానికి ప్రణాళిక బద్ధంగా టూర్స్ చేయాలని సూచించారు. సఖి సెంటర్లో లీగల్ సేవలు సరిగా అందకపోవడాన్ని గమనించిన కలెక్టర్ మహిళా సంక్షేమ శాఖలో ఇతర విభాగాల్లో పనిచేస్తున్న మహిళా న్యాయ వాదుల సేవలను కూడా సఖికి అవసరమైన సందర్భాలలో ఉపయోగించాలని జిల్లా సంక్షేమ అధికారిని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమఅధికారివేణుగోపాల్,చైల్డ్‌వెల్ఫేర్‌కమిటీచైర్మన్ అశోక్ పాల్గొన్నారు.

ఏఎంసీ చైర్మన్‌కు వినతి



నారాయణపేట టౌన్ : అకాల వర్షాల కారణంగా మార్కెట్ యార్డులో తడిసిన ధాన్యానికి ప్రతి రైతుకు నష్టపరిహారం ఇప్పించాలని బీ కే ఎస్ ఆధ్వర్యంలో గురువారం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ మొసట్ జ్యోతి రాజు కు వివిధ డిమాండ్లతో వినతిపత్రాన్ని సమర్పించారు. మార్కెట్ యార్డ్ లో తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులకు ధాన్యంపై కప్పుకోవడానికి తాడిపత్రిలు అందుబాటులో ఉంచి రైతులను ఆదుకోవాలన్నారు. మార్కెట్కు సంబంధించిన గోదాంలను రైతులకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ అధ్యక్షులు ఆకుల వెంకటప్ప, పట్టణ కార్యదర్శి జే .శీను, జిల్లా ఉపాధ్యక్షులు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి అనంతరెడ్డి ,జిల్లా సహకార దర్శి ప్రభు మిస్కిన్, పేట మండలం ఉపాధ్యక్షులులక్ష్మణ్‌నాయక్, మీరంచంద్, బాలిరెడ్డి, మల్లప్ప, రైతులు పాల్గొన్నారు.

తెలంగాణ భరోసా సభను జయప్రదం చేయండి : కందుకూరి శ్రీనివాసులు



నర్వ : బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మే 7వ తేదీన హైదరాబాద్ లో జరగబోయే తెలంగాణ భరోసా సభను విజయవంతం చేయాలని బహుజన సమాజ్ పార్టీ మక్తల్ నియోజకవర్గ అధ్యక్షుడు కందుకూరి శ్రీనివాసులు, నియోజకవర్గ ఇన్‌చార్జి పాలెం వెంకటయ్య కోరారు. గురువారం నర్వ మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలీ వద్ద తెలంగాణ భరోసా సభకు సంబంధించిన వాల్‌పోస్టర్లను విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 7వ తేదీన జరగబోయే తెలంగాణ భరోసా సభకి ముఖ్య అతిథిగా బహుజనుల ఆశాజ్యోతి బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కుమారి మాయావతి వస్తున్నారన్నారు. బహుజనులందరూ ఏకమై ఈ సభను విజయవంతం చేయవలసిందిగా కోరారు.అంబేద్కర్ ఆశయాల కోసం పనిచేస్తున్న ఏకైక పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ అన్నారు. కనుక బహుజనులంతా ఈ సభను కుటుంబంలో జరుగుతున్న పండుగలా భావించి తండోపతండాలుగా తరలివచ్చి మాయావతి కి ఘన స్వాగతం పలకాలని బహుజనులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ నారాయణపేట జిల్లా ఇన్చార్జి అర్జున్ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ బండారి చంద్రశేఖర్, మక్తల్ మండల అధ్యక్షులు బి పరుశురాం, నర్వ మండల అధ్యక్షులు పుత్రసేన,పార్టీ కార్యకర్తలు బీఎస్పీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఫింగర్ ప్రింట్స్ లైవ్ స్కానర్స్‌కు శిక్షణ

నారాయణపేట టౌన్ : ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫింగర్ ప్రింట్ లైవ్ స్కానర్లకు ఆపరేటర్స్ క్లూస్ టీం ఇన్చార్జి ఎస్ఐ సునీత ఆధ్వర్యంలో క్లూస్ టీం అధికారులు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని ప్రజల రక్షణ కొరకు, దొంగతనాల నుంచి దోపిడీ నిర్మూలనకు నేరస్తులను ఏ విధంగా గుర్తించాలనే విధానంపై జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ఈ లెర్నింగ్ సెంటర్లో క్లూస్ టీం కానిస్టేబుల్ శివకుమార్ మాట్లాడుతూ జిల్లా పరిధిలో దొంగతనాల కేసుల చేతనలో ఫింగర్స్ ప్రింట్స్ ప్రాధాన్యతపై వివరించారు. నేరస్తులు, అనుమానిత వ్యక్తుల వేలిముద్రలు ఏ విధంగా స్వీకరించాలి.. స్వీకరించిన వేలిముద్రలను క్రైమ్ రికార్డులు ఏ విధంగా నమోదు చేయాలి, ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో పబ్లిక్ గ్యాదరిన్ ఉన్న ప్రదేశాలలో, సంతలలో, జాతరలో, జిల్లా బోర్డర్ పరిధిలో, ఎక్కువగా జబ్బు దొంగతనాలు జరిగే ప్రదేశాలలో ఎలాంటి వ్యక్తుల వేలిముద్రలు సేకరించాలనే తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు.



స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలి : కలెక్టర్



ధరూర్ : స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. గురువారం జోగులాంబ గద్వాల జిల్లాలోని కలెక్టరేట్ సమావేశపు హాల్‌లో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ 2022 -23 పీర్ వెరిఫికేషన్‌పై ఒక్క రోజు అవగాహన శిక్షణ సంబంధించిన అంశంపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలోని గ్రామ పంచాయతీలలో స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమం వివరాల పై కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల వారీగా వెరిఫికేషన్ సర్వే త్వరగా పూర్తి చేయాలని, ఫీడర్ ఛానల్ (కెనాల్) పనుల అవసరం మేరకు గుర్తించి వారంలోపు నివేదికలు అందజేయాలన్నారు. ఇందుకు సంబంధించిన ఎస్టిమేషన్ ట్యాంకులు తదితర వివరాలు ఇవ్వాలన్నారు. గ్రామాలలో సంపద వనాలు ఎన్ని ఉన్నాయి? హరితహారం కార్యక్రమానికి ముందే ప్రణాళిక తయారు చేసుకుని నీటిపారుదల ఉన్న ప్రాంతాలలో మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలన్నారు. మొక్కలు నాటడానికి ప్రణాళిక సిద్ధం చేసుకుని రిజర్వాయర్ల వెంబడి పెద్ద మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలని, హరితహారం కార్యక్రమం కింద మొక్కలు నాటేందుకు స్థలాలను గుర్తించి ప్రణాళికలు సిద్ధం చేయాలనీ, ఎంపీడీవోలు పర్సనల్ ఇంట్రెస్ట్‌గా తీసుకుని ప్రకృతి వనాలను పర్యవేక్షించి పెద్దమొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి గ్రామపంచాయతీలో ప్రతి బుధవారం ఉపాధి హామీ సమావేశాలు నిర్వహించి గ్రీనరీ ఎక్కువ చేయాలని ఉన్నప్పటికీ ఇంకా గ్రీనరీ పెరగడం లేదని అన్నారు. కేటీదొడ్డి, ఉండవల్లి, గట్టు మండలాల్లో ప్రతి బుధవారం సమావేశాలు ఏర్పాటు చేసి ఉపాధి హామీ కింద పెద్ద ఎత్తున మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఎంపీడీవోలు ఫీల్డ్ విజిట్ చేసి లేబర్ మొబలైజేషన్ చేయాలన్నారు. అలంపూర్ చౌరస్తా నుండి వరకు దేవాలయం ముఖ్యమైన రహదారి మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మొక్కలు నాటే గుంతలలో ఎర్ర మట్టి వేసి నాణ్యతగా మొక్కలు నాటించే బాధ్యత ఎంపీడీవోల దే తెలిపారు. సెగ్రిగేషన్ షెడ్లలో వెదురు కంచె ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. సెగ్రిగేషన్ షెడ్లలో కంపోస్ట్ ఎరువులు తయారవుతున్నాయా, ప్రతి ఇంటికి నల్ల కనెక్షన్ ఉందా ,ప్రతి ఇంటికి మరుగుదొడ్లు ఉన్నాయా పూర్తి వివరాలు అందజేయాలన్నారు. గ్రామాలలో ఇంకుడు గుంతలు ఉన్నాయా లేకుంటే ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాలలో మురుగునీరు కాలువల నుంచి చివరి వరకు వెళ్తున్నాయా కమ్యూనిటీ సోప్ కిట్స్ తయారు చేశారా అని అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు స్పోర్ట్స్ పై మాట్లాడుతూ జిల్లాలో ముఖ్యమంత్రి 2023 కి సంబంధించి స్పోర్ట్స్ నిర్వహించేందుకు ప్రణాళిక తయారు చేయాలనీ, గ్రామస్థాయి , మండలం స్థాయి , జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి వరకు పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికీ ప్రైజ్ మని ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. మండల కమిటి ఏర్పాటు చేయాలపి, ఎం పి డి ఓ,జెడ్పీటీసీ, ఎం పీపీ, తాహసీల్దార్, ఎంఈ ఓ , ఎస్ ఐ, మున్సిపాలిటీ, వార్డు సభ్యులు కమిటీలో ఉంటా రని, మహిళలు పురుషులు ఈ పోటీలలో పాల్గొనేటట్లు చూడాలని సూచించారు. కబడ్డీ, ఖో ఖో , వాలీబాల్, లాంగ్ జంప్, హైజంప్, షాట్ పుట్ తదితర ఆటలు నిర్వహించేదుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా ప్రతి నిధులను సమన్వయం చేస్తూ స్పోర్ట్స్ నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అద నపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, డీఆర్డీఏ ఉమాదేవి, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ రమేష్ బాబు, నాగేంద్రం , ఇరిగేషన్ అధి కారి రహీముద్దీన్, శ్రీనివాస్, ఎంపీడీవోలు, ఏపీవోలు ఏపీ ఎంలు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ కో హటావో .. దేశ్ కో బచావో

- అలంపూర్‌లో ఇంటింటికీ సీపీఐ



అలంపూర్ : భారత కమ్యూనిస్ట్ పార్టీ జాతీయ సమితి పిలుపు మేరకు.. బీజేపీ కో హఠావో దేశ్ కో బచావ్ అనే నినాదంతో ఇంటింటికీ సీపీఐ ప్రజా పోరు యాత్రను గురువారం అలంపూర్ మండల కేంద్రంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. బాల్ నరసింహ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అధిక ధరలను, పన్నులను పెంచి సామాన్యుల నడ్డి విరుస్తున్నారని విమర్శించారు. దేశ ప్రజల సంపదను అధాని లాంటి బడా పెట్టుబడిదారులకు అమ్మేస్తూ.. మోసం చేస్తున్నార న్నారు.మతం పేరుతో రాజకీయాలు చేస్తు న్నారని, భారత పారిశ్రామిక వ్యవస్థను, వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నాడని అభిప్రాయపడ్డారు. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి మనువాద రాజ్యాంగాన్ని అమలు చేయడం కోసం కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు. ఈ దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి సంవత్సరం నిరుద్యోగులకు కోటి ఉద్యోగాలు ఇస్తా నన్న మాటతప్పడంతో కొద్దిమంది పెట్టుబడుదారుల కొరకే బీజేపీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. నిత్యావ సర సరుకుల ధరలు రోజురోజుకు పెరిగి పోతున్నాయని, ధరలను కట్టడి చేయడంలో ప్రభు త్వం వైఫల్యం చెందిందన్నారు. అందుకే యావత్తు భారత దేశ వ్యాప్తంగా బీజేపీ కో హఠావో దేశ్ కో బచా వో అనే నినాదంతో ఇంటింటికీ సీపీఐ పేరుతో ప్రజలను చైతన్య పరుస్తూ బీజేపీని మళ్లీ అధికా రంలోకి రాకుండా అడ్డుకొని భారత దేశాన్ని మత తత్వ శక్తుల నుంచి కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బీ.ఆంజనేయులు, నియోజికవర్గ ఇన్‌చార్జి, మండల కార్యదర్శి పెద్ద బాబు, సీపీఐ జిల్లాసమితి సభ్యులు చెన్నయ్య, రామాంజనేయులు, వెంకట్రామూడు, అశన్న, డీహెచ్ పీఎస్ జిల్లా నాయకులు మహేష్ , నడిపి రాజు, బాబు, నాయకులు ప్రవీణ్, రాకేష్‌లు పాల్గొన్నారు.

ఏడో రోజుకు చేరిన సమ్మె



ఉండవల్లి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శులపై నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తుందని పంచాయతీరాజ్ జిల్లా అధ్యక్షులు రాజగోపాల్ తెలిపారు. నిరవధిక సమ్మెలో భాగంగా గురువారం నాటికి ఏడో రోజు చేరింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అలంపూర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు జిల్లా కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట సమ్మెలో పాల్గొన్నట్లు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రెగ్యులర్ చేయాలని నాలుగు సంవత్సర కాలం కలిపి పే స్కేల్ ఇవ్వాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించే రక్షణ తదిత డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని వారి కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి, రవీందర్‌గౌడ్, కృష్ణ, మంజుల, జయమ్మ, హుస్నా బేగం , రాధా , కవిత తదితరులు పాల్గొన్నారు.

జూరాల ప్రాజెక్టుకు పెరుగుతున్న వరద ఉధృతి



ధరూర్ : గద్వాల జిల్లా ధరూర్ మండల సమీపంలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా వరద ప్రవాహం గణనీయంగా పెరుగుతుంది. గురువారం జలాశయానికి 4, 400 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరినట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. ప్రస్తుతం జలాశయంలో 4.41 టీఎంసీల నీరు నిల్వ ఉంది. రెండు రోజుల వ్యవధిలో 1.74 టీఎంసీల వరద నీరు వచ్చి ప్రాజెక్టులో చేరినట్లు వివరించారు. జలాశయంలో నీటి నిల్వ సామర్థ్యం పెరగడంతో జూరాల వాటర్ గ్రిడ్ , తాగునీటి పథకాలకు నీటి కొరత ఉండదని పేర్కొన్నారు.

కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



నారాయణపేట టౌన్ : లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను నారాయణపేట ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి పంపిణీ చేశారు. గురువారం కోయిల్ కొండ మండలం కేంద్ర రైతు వేదిక ఆవరణలో నారాయణపేట ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి 172 చెక్కులను ఒక కోటి 73 లక్షల 91 వేల 952 విలువగల చెక్కులు లబ్ధిదారులకు అందజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను పేట శాసనసభ్యులు ఎస్.రాజేందర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పదాధికారులు, ప్రభుత్వ అధికారులు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

వివాహ కార్యక్రమాల్లో గొంగళ్ల

ధరూర్ : గద్వాల నియోజకవర్గంలో జరిగిన వివిధ వివాహ కార్యక్రమాలలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు, నాయకులు శ్రీనివాస్ యాదవ్, ప్రేమ్ రాజ్ , రంగస్వామి , అంజి తదితరులు పాల్గొన్నారు.



పకడ్బందీగా చెక్ పోస్టుల వద్ద తనిఖీ చేయాలి : ఎస్పీ



నారాయణపేట టౌన్ : ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు గురువారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాలులో ఎక్సైజ్, డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ ,బార్డర్ పోలీస్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ ఎన్. వెంక టేశ్వర్లు మాట్లాడుతూ చెక్ పోస్టుల దగ్గర అప్ర మత్తంగా ఉండి పకడ్బందీగా తనిఖీలు నిర్వహించా లని అధికారులకు సూచించారు. ఈ నెల 10వ తే దీన కర్ణాటక రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నారాయణపేట జిల్లా బార్డర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏర్పాటుచేసిన 6 చెక్పోస్టులలో, వాహనాలు రాకపోకలు వీలుగా ఉండే ఇతర గ్రామాలపై దృష్టి సారించాలన్నారు. చెక్పోస్ట్ దగ్గర అధికారులు సమన్వ యంతో పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని సూచించారు. కర్ణాటక రాష్ట్ర బార్డర్ పోలీసులతో క లిసి సమన్వయంతో విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. జిల్లా నుంచి కర్ణాటక వైపు వెళ్లే ప్రతి వాహ నాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి వాటి వివరాలను రిజిస్టర్ లో నమోదు చేసి పై అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో అద నపు ఎస్పీ నాగేంద్రుడు, ఎక్సైజ్ సూపరింటెంట్ సైదులు, డిస్టిక్ టాస్క్ ఫోర్స్ ఆఫీసర్ నర్సిరెడ్డి, డీఎస్పీలు సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, ఎక్సైజ్ నాగేందర్, సీఐ లు రవిబాబు, శ్రీకాంత్ రెడ్డి, ఎస్సైలు రాములు తదితరులు పాల్గొన్నారు.

మెగా రక్తదాన శిబిరం ప్రారంభం



ధరూర్ : బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ జన్మదినం సందర్భంగా డీకే బంగ్లాలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సందర్భంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున రక్తదానం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ మాట్లాడుతూ.. ఈరోజు ఇచ్చే మన రక్తదానం రక్తం ఈరోజు కాకపోయినా మరొక రోజు ఎవరికో ఒకరికి ప్రాణాలు కాపాడాటానికి ఉపయోగపడుతుంది అని అన్నారు. 130 పైగా యూనిట్ల రక్తం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, కౌన్సిలర్లు, మండల అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్లు, పట్టణ నాయకులు, బీజేపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జనహృదయ నేతకు జన్మదిన శుభాకాంక్షలు

జోగులంబ గద్వాల్ జిల్లా ప్రజల అభిమాన నాయకురాలు, గద్వాల ప్రజల గుండెచప్పుడు, నడ్డిగడ్డ పులి బిడ్డ, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీ.కే.అరుణ జన్మదినం సందర్భంగా జోగులంబా గద్వాల జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు మురారి సోమశేకర్ రెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి కబీర్‌దాస్, నర్సింహులు శుభాకాంక్షలు తెలిపారు. గురు వారం జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో డీకే అరుణను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ అడ్వైజర్ నరేందర్ రెడ్డి, జిల్లా కోచ్ సుకుర్, జిల్లా సెక్రెటరీ దిల్లీవాలా కృష్ణ, జిల్లా కోచ్ జియా, వెంకీ, ముజాహిద్, పాషా, ఇంతియాజ్, ఇమ్రాన్, సాట్టికోళ్ల రంజిత్, తెలుగు రఘు, తెలుగు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.